ప్రజాశక్తి

గురువారం 1 జనవరి 2026 | 5 | శ్రీ సత్యసాయి

సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా కదిరి

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి-కదిరి టౌన్

స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా కదిరిని అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిర్ణయంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరగడంతో పాటు మౌలిక వసతులు కల్పనక్కు దోహపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సెలక్షన్ గ్రేడ్ మున్సిపాల్టీగా కదిరిని మార్చడంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషి ఉందని పట్టణ వాసులు పేర్కొంటున్నారు. కదిరి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాల్టీగా మార్చడంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషిని కదిరి టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ కొనియాడారు. ఈ నిర్ణయం కదిరి రూపరేఖలు మారడానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

◆ అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబరాలు
◆ కేక పుట్టించిన కేకులు

అనంతపురంలో స్వీట్ల కొనుగోలు షాపులో జనం రద్దీ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా సాగాయి. బుధవారం రాత్రి 2025కు వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున సంబరాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాగాయి. న్యూఇయర్ వేడుకల కోసం కొన్ని చోట్ల ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. హోటళ్లు, బేకరీలు, స్వీట్‌షాపులు, ప్రత్యేకంగా అలకరించారు. ప్రత్యేక ఆఫర్లు కూడా ప్రకటించాయి. కొన్ని ఈవెంట్ సంస్థలు సినీ ప్రముఖులతో ప్రత్యేకమై కార్యక్రమాలు రూపొందించారు. రాత్రి పది గంటల తరువాత ప్రధాన రహదారులపై వచ్చేందుకు వీల్లేదని పోలీసులు హెచ్చరికల నేపథ్యంలో తమకు అనుకూలమైన ప్రాంతాల్లో ప్రత్యేకమైన విందు ఏర్పాట్లు చేసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు కూడా పెద్ద ఎత్తున పోలీసులు నిర్వహించారు. దీంతో మద్యం సేవించిన వారు ప్రధాన రహదారుల్లో కాకుండా ప్రత్యేకమైన మార్గాల్లో వెళ్లి తప్పించకునే ప్రయత్నాలు చేశారు.

కేక పుట్టించిన కేకులు

కొత్త సంవత్సరం కేకుల హడావుడి అంతా.. ఇంతా కాదు. ప్రధానమైన పట్టణాలు, నగరాల్లోని బేకరీల్లో ఆర్డర్లు కేక పుట్టించాయి. బుధవారం రాత్రి 12 గంటల సమయంలో కేకులు కట్ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకునేందుకు యువతే కాకుండా కొంత మంది సాధారణమైన ఇళ్లలోనూ సంబరాలు జరుపుకున్నారు. కేకుల్లో న్యూఫ్రూట్ ఫేస్టీ, నట్ ఫేస్టీ, చాక్లెట్ షిప్స్, చాకో డిలైట్, నోకట్ ఫేస్టీ, బటర్ స్కాచ్ తదితర పేర్లతో సుమారు 40కిపైగా రకాల కేకులు తయారు చేశారు.

కొత్త ఏడాది కలిసొచ్చేనా

2025 పూర్తిగా కలిసిరాకున్నా ఆశించిన ఫలితాలైతే రాలేదన్న అసంతృప్తి ఉంది. వచ్చే 2026 అయినా అన్ని విధాలుగా కలిసొచ్చేనా ప్రజలు ఆశగా కొత్త ఏడాదిలోకి అడుగు పెడుతున్నారు. 2025లో ప్రకృతి ఒడిదుడుకులతో రైతులకు పెద్దగా కలిసిరాలేదు. ఆరంభంలో వర్షాభావం, తరువాత అధిక వర్షాలు రెండింటితో వర్షాధార పంటలు ఆశించినంత రాలేదు. సాగు విస్తీర్ణం తగ్గింది. ఇదే నేపథ్యంలో సాగునీటి లభ్యత ఉండి సాగైన ఉద్యానవన పంటలకు ఏ పంటకూ మద్దతు ధర లభించలేదు. దీంతో పంట చేతికొచ్చినా రైతుకు మిగిలింది నష్టమే అయింది. ఇక ఈ ఏడాది రాజకీయంగానూ పెద్దగా కలసిరాలేదు. అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి నేతల మధ్య మాటల యుద్ధాలే కొనసాగాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతో నిత్యం రాజకీయ వేడిని రాజేస్తూ వచ్చాయి. అధికార టిడిపి ఈ ఏడాదిలో రాయలసీమ సభను అనంతపురం నగరంలో ఏర్పాటు చేసింది. సూపర్ సిక్స్ , సూపర్ సక్సెస్ పేరుతో నిర్వహించింది.రాజకీయంగానూ పెద్దగా మార్పులేవి ఈ ఏడాదిలో లేవు.

మడకశిర ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

అందుబాటులోకి డివిజన్ పాలన

ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-మడకశిర టౌన్

మడకశిరలో ఆర్డీవో కార్యాలయం ప్రారంభం అయ్యింది. బుధవారం నాడు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంయుక్తంగా ప్రారంభించారు. మడకశిర నూతన, తొలి ఆర్డీవోగా ఆనంద్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరగాలంటే కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సిన అవసరం తప్పిందన్నారు. దశాబ్దాల తరబడి కలగానే మిగిలిన ఆర్డీవో కార్యాలయం కార్యరూపం దాల్చడంతో మడకశిర ప్రజలకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక రెవెన్యూ డివిజన్‌గా మడకశిరను మారడం సంతోషంగా ఉందని ఎంఎస్.రాజు తెలిపారు. మడకశిర ప్రజలు తమకు అందుబాటులోకి వచ్చిన ఆర్డీవో కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డా॥శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజా, మడకశిర నియోజకవర్గంలోని అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్చువల్‌గా నూతన భవనాలు ప్రారంభించిన మంత్రి

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలో నూతనంగా నిర్మించిన భవనాలను బుధవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా ప్రారంభించారు. మండలంలో పలు నూతన భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొనాల్సి ఉండగా తీవ్ర జ్వరంతో హాజరు కాలేకపోయారు. దీంతో మండలం అధికారులు వర్చువల్‌గా మీటింగ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, డిఎంహెచ్ఒ ఫైరోజ్‌బేగం, వైద్యాధికారులు డా.రాజేంద్ర, డా.శ్వేత, తహశీల్దార్ నారాయణస్వామి, ఎంపిడిఒ శకుంతల, డిప్యూటీ ఎంపిడిఒ మంజులాదేవి, ఏవో రవీంద్ర, సిహెచ్ఒ సరస్వతమ్మ, ఎంపిపి ఆదినారాయణ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

టిడిపితోనే ప్రజా సంక్షేమం : మంత్రి సవిత

పింఛన్ లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

ప్రజాశక్తి-పరిగి

కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పాలన సాగిస్తోందని, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మండలంలోని మోదా పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. మంత్రి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పాలనపై ప్రజలంతా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కానీ వైసిపి అధినేత జగన్ అండ్ కో మాత్రం ఓర్వలేక ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. రప్పా...రప్పా... అంటూ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడే వారెవరూ లేరు అన్నారు. దౌర్జనాలు, బెదిరింపులకు పాల్పడేవారిపై చట్టం తన పని తాను చేసుకుని పోతోందన్నారు. మోదా పంచాయతీలో మంత్రి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పింఛనుదారుల ఇంటికి వెళ్లి నగదు అందజేశారు. మంత్రి విలేకరులతో మాట్లాడుతూ గురువారం నూతన సంవత్సరం సంబరాలను దృష్టిలో పెట్టుకుని ముందురోజే పింఛన్లు పంపిణీ చేశామన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ నిబద్ధతకు పింఛన్ల పంపిణీ ఓ నిదర్శనం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ. 2,743 కోట్లను పింఛన్ల రూపంలో అందజేస్తున్నామన్నారు. జిల్లాలో 2.63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ. 115.51 కోట్లు, పరిగి మండలం మోదా పంచాయతీలో 1,289 మందికి రూ.56 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రతి హామీని, సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచి బాలాజీ, కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు సూర్యనారాయణ, సోమప్ప, సంజీవరాయప్ప, మారుతిప్రసాద్, తిలక్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, పరిటాల శివ, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

టిడిపికి కార్యకర్తలే ప్రాణం :మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపికి కార్యకర్తలే అసలైన బలం, ఊపిరి అని మంత్రి సవిత పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో విశేష సేవలందించిన 151 మంది ఉత్తమ కార్యకర్తలకు బుధవారం పట్టణంలోని మంత్రి కార్యాలయంలో మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల కృషి అభినందనీయం అన్నారు. పార్టీకి తరిగిపోని ఆస్తి కార్యకర్తలేనని తెలిపారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండి, టిడిపిని తిరుగులేని శక్తిగా నిలపాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

ఆశా కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేత

మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన 10 మంది ఆశా కార్యకర్తలకు మంత్రి సవిత నియామక పత్రాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పని చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచిం చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకం అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం, పోరాటం ఎస్ఎఫ్ఐ నినాదం

ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న జంగాలపల్లి పెద్దన్న

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

అధ్యయనం, పోరాటం అనే నినాదాలు, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే ఆశయాలతో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) విద్యార్థుల కోసం రాజీ లేని పోరాటాలు చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున తెలిపారు. పట్టణంలోని తారకరామాపురంలోని బాలుర సంక్షేమ హాస్టల్ ఆవరణలో బుధవారం ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా హాస్టల్ విద్యార్థుల మధ్యలో ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు, రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30, 31 తేదీల్లో త్రివేంద్రంలో రెండు రోజులపాటు జరిగిన మహాసభల్లో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకూ అధ్యయనం, పోరాటం అనే నినాదాలతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే ఆశయాలతో విద్యార్థుల కోసం అనేక పోరాటాలు చేస్తూ 55ఏళ్లు పూర్తిచేసుకుని 56వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందన్నారు. ఈ క్రమంలో చేపట్టిన ఉద్యమాల్లో అనేక మంది అమరవీరులయ్యారని తెలిపారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నయా ఉదారవాద, మతోన్మాద విధానాలతో విద్యలో అనేక మార్పులు తీసుకొస్తూ విద్యార్థులను విద్యార్థి ఉద్యమం, వారి హక్కుల కోసం పోరాటం చేయకుండా పక్కదారి పట్టిస్తూ కార్పొరేట్ చదువులు, ఉద్యోగాల వైపు మళ్లిస్తున్నారని మండిపడ్డారు. వికసిత్ భారత్ శిక్షా అధిషాన్ బిల్లు-2025 బిల్లును తీసుకొచ్చి, ఉన్నత విద్యను కార్పొరేటీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణ చేస్తూ విశ్వవిద్యాలయాలను లోన్ ఏజెన్సీలుగా మారుస్తూ పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ప్రభుత్వ ఉన్నత విద్యకు దూరం చేస్తూ కార్పొరేట్ లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విలీనం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ కార్పొరేట్ పాఠశాలలకు శంకుస్థాపన చేస్తూ గ్రామీణ, మండలాల్లో ఉన్న విద్యార్థులు ప్రయివేట్ విద్యను తప్పనిసరిగా అనుసరించాల్సి వచ్చే విధంగా చేస్తున్నాయన్నారు. వైద్య విద్యను వ్యాపార వస్తువుగా మారుస్తూ పిపిపి విధానాన్ని తీసుకొచ్చి ప్రయివేట్ పరం చేసిందన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, పట్టణ కార్యదర్శి అమన్, నాయకులు బాలాజీ, వరుణ్ తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. పట్టణంలోని సాయి ఆరామంలో బుధవారం ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరే శ్వరి, రాజీవ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమా లతో ఎపిని ప్రగతి పథంలో తీసుకెళుతుందన్నారు. మహిళల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రత, ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. ప్రజల మద్దతుతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దు తామని తెలిపారు. అనంతరం పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు చెందిన 250 మంది మహిళలకు ఎమ్మెల్యే సింధూర, డిఎస్ఒ వంశీకృష్ణారెడ్డి, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. అలాగే 2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కళ్యాణ్, ఎల్‌పిజి గ్యాస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజీవ్, వెంగళమ్మ చెరువు సహకార సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ దేవి, మెప్మా అధ్యక్షురాలు పద్మావతి, నాయకులు సామకోటి ఆదినారాయణ, పుల్లప్ప, బేకరీ నాయుడు, మంజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

టీషర్టులు అందిస్తున్న తోట అనిల్‌కుమార్

ప్రజాశక్తి-బుక్కపట్నం

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మక్బూల్ హుస్సేన్, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ సూచించారు. స్థానిక కళాశాలలో బుధవారం జనసేన పార్టీ యువ నేత తోట అనిల్ కుమార్ కళాశాల క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. అనంతరం దాత అనిల్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవరాయుడు, అల్లాడి జయరాం, గోవర్ధన్, భాస్కర్ రాయల్, మన్సూర్, బోడబాటి సాయి, ఉదయ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే

పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి అర్బన్

సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు గాంధీనగర్‌లో బుధవారం చేపట్టిని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు కూటమి నాయకులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు పింఛను నగదు పంపిణీ చేశారు. 8వ వార్డులో ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్, పర్వీన్ భాను, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చిలమత్తూరు

స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో బుధవారం ఎంఇఒలు సాల్మన్‌రాజ్, హనుమంతరెడ్డి ఆధ్వర్యం లో యుటిఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఎంఇఒలు మాట్లాడుతూ యుటిఎఫ్ డైరీతో పాటు జీఓల పుస్తకం ఉపాధ్యాయులకు నిత్య బోధనతో పాటు పరిపాలనా అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, విధులు, నిబంధనలు సులభంగా తెలుసుకునేలా ఈ డైరీ రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మిపతి, జిల్లా ఆడిట్ సభ్యులు ఎన్.నంజప్ప, వి.శ్రీనివాసులు, ట్రెజరర్ ఎం.ముత్యాలప్ప, సి.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి

ప్రజాశక్తి-బత్తలపల్లి

సేంద్రీయ వ్యవసాయం వల్ల పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడి వస్తుందని జిల్లా వనరుల కేంద్రం సహాయ-వ్యవసాయ సంచాలకులు శైలకుమారి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య రైతులకు వివరించారు. మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం ఏఓ ఓబిరెడ్డి అధ్యక్షతన రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పొలం వద్దకు వెళ్లి సేంద్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెట్‌లో అధిక ధర పలుకుతోందన్నారు. మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు ఎరువులు అధిక మోతాదులో వాడటం వల్ల పెట్టుబడి పెరగడంతో పాటు భూమి కలుషితం అవుతుందన్నారు. పంటమార్పిడి చేసుకోవడం ద్వారా చీడ పీడల ఉధృతి తగ్గుతుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు నాగార్జున, రైతులు ఉన్నారు.

గ్రామసభల్లో పాసు పుస్తకాలు పంపిణీ చేస్తాం

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో సభలు నిర్వహించి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామని తహశీల్దార్ స్వర్ణలత తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అప్పరాచెరువు, చెన్నరాయపట్నం గ్రామాల్లో జనవరి 6వ తేదీ, రాఘవంపల్లిలో 7వ తేదీ గ్రామసభలు నిర్వహించి బయోమెట్రిక్ ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేస్తామన్నారు. రైతులు వారి వద్ద ఉన్న పాత పాసు పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకు రావాల్సి ఉంటుందన్నారు.

టైమ్ మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-అమరాపురం

స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ అధ్యక్షతన విద్యార్థులకు 'వాట్ నెక్స్ట్' పేరుతో ఇండియన్ ఫర్ ఇండియన్ ఫౌండేషన్ హానరబుల్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఆర్‌టిఎస్ అధికారి భరత్ భూషణ్ ఆధ్వర్యంలో టైమ్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైకాలజిస్ట్ ఏంజిల్ కిరణ్, అంబేద్కర్ ఈస్ట్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం అధ్యక్షుడు శివకుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను తెలిపారు. వాట్ నెక్స్ట్ పేరుతో పరీక్ష సమయంలో ట్రస్ట్ మేనేజ్మెంట్, జ్ఞాపక శక్తి, టైమ్ మేనేజ్మెంట్ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కెరియర్ గైడ్‌లైన్స్ కౌన్సిల్ కార్తీక్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన జెసి

పుట్టపర్తి రూరల్ : ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం జాయింట్ కలెక్టర్ సూర్యభరద్వాజ్ మండలంలోని కప్పలబండ గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. దివ్యాంగుడు రాఘవయ్య నాయుడు ఇంటి వద్దకు వెళ్లి రూ.15వేల నగదును లబ్ధిదారునికి అందజేశారు. అలాగే ప్రతి నెలా పింఛను సక్రమంగా అందుతుందా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో ఎన్ని పింఛన్లు ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద శాతం పింఛన్లను పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపిడిఒ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని చెరువులన్నీ నింపుతాం

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

ఈ ఐదేళ్లలో హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలతో నియోజక వర్గంలోని అన్ని చెరువులను నింపుతామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. కరువు ప్రాంతమైన రాయలసీమలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక కృషి వల్లే జలకళ సంతరించుకుందని కొనియాడారు. మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీకి చెందిన నారాయణపురం, అప్పలవాండ్లపల్లి, గౌనికుంటపల్లి, పుట్ట పర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆమెకు గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమె వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛను మొత్తం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డిసెంబర్ 31వ తేదీనే పింఛన్లు పంపిణీ చేయడంతో పేదలకు ఒకరోజు ముందుగానే నూతన సంవత్సర(2026) వేడుకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వల్ల హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతాలకు జలకళ వచ్చిందన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబు నేతృత్వంలో కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమాన స్థాయిలో పెద్దఎత్తున సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పింఛను మొత్తం రెట్టింపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు సాయం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం అప్పలవాండ్లపల్లిలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించగా చిన్నారులు ఎవరూ లేకపోవడం, టీచర్ స్వర్ణలత రాకపోవడం, అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకాలు లేకపోవపోవడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బడేనాయక్‌తండా, బీడుపల్లి, బ్రాహ్మణపల్లితండా, బ్రాహ్మణపల్లి, శిల్పారామం గుట్ట, ఎనుములపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే 2025కు వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కమిషనర్ క్రాంతికుమార్, ఎంపిడిఒలు నటరాజ్, నాగేశ్వర్‌రెడ్డి, ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్, మాజీ ఎంపిపి సాలెక్కగారి వాణిశ్రీనివాసులు, సర్పంచి రవి, కిష్టప్ప, సింగిల్‌విండో అధ్యక్షులు శంకరయ్య, టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, మురళి, కృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, నాయకులు అంబులెన్స్ రమేష్, సోమశేఖర్‌రెడ్డి, శంకర్, రామారావు, గంగాధర్‌నాయుడు, సురేష్‌చౌదరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

భూ రీసర్వేపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో బుధవారం భూముల రీసర్వేపై రైతులతో కలిసి అధికారులు అవగాహన ర్యాలీ చేపట్టారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలోని రైతులందరూ భూసర్వే సమయంలో తమ భూమి పత్రాలను అధికారులకి చూపి రికార్డు ప్రకారం సర్వే చేయించుకోవాలని సూచించారు. భూమికి సంబంధించి వివాదాలు ఏమైనా ఉంటే రీసర్వే అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సాయి మనోహర్, డిప్యూటీ ఎంపిడిఒ వెంకటేష్‌చౌదరి, విఆర్ఒ కుళ్లాయప్ప, నాయకులు జయరామిరెడ్డి, రవి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను రైతులు త్వరగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. మండలంలోని చిగిచెర్ల గ్రామంలో బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు ముందుగా చిగిచెర్ల గ్రామంలో నరేష్‌రెడ్డి సాగు చేసిన వేరుశనగ పంట పొలాన్ని సందర్శించారు. పంట పూత దశలో ఉందని, కావున ఎకరాకు 4 బస్తాల చొప్పున జిప్సం వేసుకోవాలని, తద్వారా గింజ నాణ్యత, నూనె శాతం వృద్ధికి తోడ్పడుతుందన్నారు, మచ్చ తెగులు నివారణ మందులను సూచించారు. వేరుశనగ పంటలో అధిక దిగుబడి కోసం యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని, పంటలు సాగు చేసిన రైతులు అవసరం మేరకు తీసుకెళ్లి పంటలకు వేయాలని సూచించారు. అధిక యూరియా వాడటం వల్ల జరిగే నష్టాలను కూడా రైతులకు వివరించారు. రబీ సీజన్‌కు సంబంధించిన పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష, ఎంపిఇఒ మీనాలను ఆదేశించారు. వారి వెంట రైతులు రాఘవరెడ్డి, పార్థరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది మురళి

ప్రజాశక్తి-హిందూపురం

బాల్య వివాహాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి, న్యాయవాదులు సందీప్, మురళి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్ఎస్ పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో న్యాయ సేవా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను బాధ్యతలను గుర్తించి సమాజహితం కోసం పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్యులకు న్యాయ సేవలు అవసరమైనప్పుడు, కనీస న్యాయ సలహా ఇచ్చే పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.వెంకటేసులు, అధ్యాపకులు ఎల్ఆర్.రమేష్, డా॥సరస్వతి, డా॥రవినాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు, పారా లీగల్ వాలంటీర్ మాలప్ప, కోర్టు సిబ్బంది రాజా, చంద్రకాంత్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుల వివక్షను వీడి సఖ్యతతో మెలగండి

ప్రజాశక్తి-నంబులపూలకుంట

గ్రామాల్లో కుల వివక్ష వీడి సఖ్యతతో మెలగాలని తహశీల్దార్ దేవేంద్రనాయక్ సూచించారు. మండల పరిధిలోని ఎదురుదోన కాలనీలో బుధవారం తహశీల్దార్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుల వివక్షను వీడి అందరితో సఖ్యతతో మెలగాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పిల్లలకు విద్యా, బుద్ధులు నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి రామ్‌ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ షెక్షావలి, విఆర్ఒ ఇనాయతుల్లా, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

రామాంజనేయులకు సన్మానం

ప్రజాశక్తి-బుక్కపట్నం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన నాయని రామాంజనేయులు బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. దీంతో ప్రిన్సిపల్ మక్బూల్‌హుస్సేన్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ రామాంజనేయులు సేవలను కొనియాడారు. చదివిన కళాశాలలోనే ఉద్యోగం చేసి ఇక్కడే ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమన్నారు. అనంతరం రామాంజనేయులు దంపతులను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత డిఇ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, మునెయ్య, సర్పంచి నాగలక్ష్మిరాజు, విద్యాసంస్థల అధినేత పెద్దరాసు సుబ్రహ్మణ్యం, పత్తి చంద్రశేఖర్, చెన్నకృష్ణ, మలిరెడ్డి, సంజీవరాయుడు, సాకే యశోద, అధ్యాపకులు, సిబ్బంది, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రామాంజనేయులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోండి

ప్రజాశక్తి-కొత్తచెరువు

మండల వ్యాప్తంగా ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ సిఐ మారుతి శంకర్ సూచించారు. ముఖ్యంగా రాత్రివేళ రోడ్లపై వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇళ్ల వద్దనే వేడుకలు నిర్వహించుకోవాల న్నారు. మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపితే జరిమానా విధిస్తామన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒలు, నాయకులు

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో బుధవారం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిసి.నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంఇఒలు అరవింద్‌కుమార్, విజయ భాస్కర్ యుటిఎఫ్ రూపొందించిన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఎంఇఒలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం కృషి చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సానిపల్లి గంగాధర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.రమేష్, ఏ.ఆదిజినేష్‌జైన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, యుటిఎఫ్ బాధ్యులు యు.నరసింహులు, చిన్న వెంకటేష్, కె.శేషాద్రి, కాశీ, సిబ్బంది పాల్గొన్నారు.

శివారెడ్డి మృతదేహానికి పూలమాల వేస్తున్న జడ్పిటిసి అనంతరాజు

వైసిపి సీనియర్ నాయకుడు మృతి

ప్రజాశక్తి-రొళ్ల

మండల పరిధిలోని హనుమంతనపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు శివారెడ్డి(65) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, జడ్పిటిసి అనంతరాజు, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ మాజీ ఛైర్‌పర్సన్ నళిని రంగేగౌడ, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆ గ్రామం వెళ్లి శివారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారు మాట్లాడుతూ శివారెడ్డి పార్టీ కోసం ఎంతో కృషి చేశారని, ఆయన లేనిలోటు పార్టీకి తీరని లోటు అన్నారు. వారి వెంట నాయకులు విజయరంగయ్యగౌడ్, అడ్వొకేట్ రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

తిప్పేస్వామి కుటుంబ సభ్యులు పరామర్శిస్తున్న రఘువీరారెడ్డి

సీనియర్ కాంగ్రెస్ నేత తిప్పేస్వామి మృతి

ప్రజాశక్తి-అమరాపురం

మండల పరిధిలోని గుణేహల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిప్పేస్వామి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య సుశీలమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే సిడబ్ల్యుసి మెంబర్ డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఆ గ్రామం వెళ్లి తిప్పేస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మీకు పార్టీతో పాటు నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గురుమూర్తి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శివన్న, దేవరాజు, పాపేగౌడ్, తిప్పేస్వామి, టైలర్ హనుమంతరాయప్ప, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి

ప్రజాశక్తి-మడకశిర టౌన్

ప్రజాశక్తి దినపత్రిక ప్రజల కోసమే పని చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఆయన బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, నగర పంచాయతీ చైర్మన్ నరసింహరాజుతో కలిసి ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి నిరంతరం ప్రజా సమస్యలపై పని చేస్తూ, అందరి ఆదరాభిమానాలు చూరగొంటుందని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజు, పట్టణ కన్వీనర్ నాగరాజు, బాబు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్‌సాబ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

'పురం' చెరువులకు కృష్ణా జలాలు

కృష్ణా జలాలతో మరువపారుతున్న కొటిపి చెరువు

ప్రజాశక్తికి స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న చెరువులకు కృష్ణా జలాలు చేరుతున్నాయి. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిర బ్రాంచ్ కెనాల్ మీదుగా కృష్ణా జలాలు తరలిపోతున్నాయి. ఈ విషయంపై 'కాలువలో నీరు... రైతులకు కన్నీరు' అన్న శీర్షికతో ప్రజాశక్తి సమస్యను వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వెంటనే అధికారులతో చర్చించి పురం చెరువులకు నీళ్లు అందే విధంగా చూడాలని ఆదేశించారు. హిందూపురం రూరల్ మండలం పరిధిలో ఉన్న కోటిపి చెరువు రెండు ప్రాంతాల నుంచి కాలువల ద్వారా కృష్ణా జలాలను మళ్లించారు. దీంతో చెరువు నిండి మరువ పారుతోంది. ఈ చెరువుతోపాటు కిరికేర, బేవినహళ్లి గ్రామాల జరుగుతోపాటు పట్టణ సమీపంలో ఉన్న సూగూరు చెరువుకు నీళ్లు అందుతున్నాయి. ఈ విషయంపై ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు వివరిస్తూ, హిందూపురం రూరల్ మండలంతో పాటు లేపాక్షి మండల పరిధిలో అన్ని గ్రామాల చెరువులకు కృష్ణా జలాలను తరలించడానికి కోసం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు వివరించారు. ఫిబ్రవరి వరకు హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలు వస్తాయని. ఈ రెండు మాసాలలో 36 చెరువులలో కృష్ణా జలాలను నింపడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆయా చెరువుల కింద ఉన్న భూములన్నీ సాగులోకి తీసుకురావడానికి వ్యవసాయ అధికారులతో సహా ఇప్పటికే చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా బాలకృష్ణ ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ ఛైర్మన్ డిఈ.రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని ఆజాద్ నగర్‌లో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా స్థానికులు రహదారికి మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, అదే విధంగా ఒక క్రొత్త ట్రాన్స్ ఫారంను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే విద్యుత్ శాఖ ఎఈ లక్ష్మీపతికి ఫోన్ చేసి త్వరితగతిన ఆజాద్ నగర్‌లో విద్యుత్ శాఖ పరంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల విడుదల అయిన రూ.92.50 కోట్ల నిధులతో వార్డుల అభివద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జబీవుల్లా, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, హజ్ కమిటీ స్టేట్ డైరెక్టర్ డైమండ్ బాబా, టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అన్వర్, వార్డు ఇంచార్జ్ బుల్లెట్ జియావుల్లా, టీడీపీ నాయకులు రియాజ్, నయాజ్, సాదిక్ పాల్గొన్నారు.

బుక్కపట్నం ఎస్ఐగా నారాయణరెడ్డి

ప్రజాశక్తి-బుక్కపట్నం

మండల నూతన ఎస్ఐగా నారాయణరెడ్డి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన కణేకల్లు మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కృష్ణ మూర్తి నంబులపూలకుంట మండలానికి బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడైనా అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు వంతు కృషి చేస్తామన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. నూతన ఎస్ఐను స్టేసన్ సిబ్బంది, టిడిపి నాయకులు కలిసి సన్మానించారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో మహేష్

విలువలున్న పత్రిక ప్రజాశక్తి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ప్రజాశక్తి 2026-డైరీ, నూత క్యాలెండర్లను బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్‌డిఒ ఎ.మహేష్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక నిరంతరం ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తుందన్నారు. మంచి విలువలు పాటిస్తూ, ప్రజల సమస్యలు, సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తెస్తుందన్నారు. సమసమాజ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక ప్రజల ఆదరాభిమానాలు చూరగొటుందన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఒ, విలేకరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వదీప సేవా సంఘం సేవలు ఎనలేనివి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

నేత్రదాతల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఆర్డీవో మహేష్

విశ్వదీప సేవా సంఘం సేవలు ఎనలేనివని ఆర్‌డిఒ మహేష్ కొనియాడారు. పట్టణంలోని శాంతి నగర్‌లో ఉన్న విశ్వదీప సేవా సంఘం కార్యాలయంలో బుధవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్‌డిఒ ఎ.మహేష్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ నేత్రదానంపై అపోహలు వీడి ప్రతిఒక్కరూ నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. నేత్రదానం చేయడం వల్ల ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన వారమవుతామని తెలిపారు. ఫౌండర్ కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది అంధులు చూపు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని కోరారు. అనంతరం విశ్వదీప సేవా సంఘం నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా గాజుల సురేష్, ఉపాధ్యక్షులుగా టి.చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా జుజారు రఘు, ఉప కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారిగా ఆదినారాయణ, పిఆర్ఒగా ఖమ్మం మాధవ, సభ్యులను ఎన్నుకున్నారు. చివరగా నేత్రదాతల కుటుంబ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో నేత్రదాతల కుటుంబ సభ్యులు, సేవా సంఘం సభ్యులు మధునాయుడు, వెంకటేష్, కేశవరెడ్డి, ఓబుళయ్య, అక్కులప్ప, మనోహర్, ధనుంజయ, నాగ వెంకటరమణ, నాగేశం, తదితరులు పాల్గొన్నారు.

క్రికెటర్ దీపికకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-అమరాపురం



క్రికెటర్ దీపికను సన్మానించిన తంబాలహట్టి గ్రామస్తులు

మండల పరిధిలోని తంబాలహట్టి గ్రామంలో బుధవారం బహుజన చైతన్య వేదిక, డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో భారత అంధ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా సన్మానించారు. దీపికకు బివిసి వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వొకేట్ శివరామకృష్ణ, డిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్.హనుమంతు శాలువా కప్పి సత్కరించారు. వారు మాట్లాడుతూ దీపిక ముున్ముందు దేశానికి మరింత పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీపికకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామంజప్ప, రాయలసీమ ఇన్‌ఛార్జి గోలాపురం అంజి, జిల్లా గౌరవాధ్యక్షులు ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు ఆటో తిప్పయ్య, మండల అధ్యక్షులు సురేష్, నాయకులు సిహెచ్.ఈశ్వర్, నాగార్జున, రాజశేఖర్, నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేడు నీలకంఠాపురంలో..

మడకశిర రూరల్ : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గురువారం మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికను సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి సన్మానించను న్నారని ఎఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. సన్మాన కార్యక్రమం ఉంటుందని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

9 మంది బైండోవర్

ప్రజాశక్తి-గాండ్లపెంట

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 9మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు ఎస్ఐ సుమతి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆమె మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు. గ్రామాల్లో ఘర్షణలు, అల్లర్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీ కుటుంబాల భవిష్యత్తును గుర్తుపెట్టుకుని ఇకనైనా మారాలని వారికి సూచించారు. 9మందిని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.బాబురావు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు

బెల్లాలచెరువులో పింఛన్లు పంపిణీ చేస్తున్న సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్ర

బెల్లాలచెరువులో పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-గోరంట్ల

మండల పరిధిలోని పాలసముద్రం పంచాయతీ బెల్లాల చెరువు గ్రామంలో బుధవారం పాల సముద్రం సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. చంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా 31వ తేదీనే పింఛనుదారులకు పింఛన్లు పంపిణీ చేసిందన్నారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం

జాతీయ స్థాయి పోటీలకు రొద్దం విద్యార్థులు

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ గత మంగళవారం విజయ వాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు ఈ.హర్షిని, కె.అనుష్క, బి.అజయ్‌కుమార్, ఈ.ఆదర్శ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను, గైడ్ ఉపాధ్యాయురాలు నీలిమ, ఎస్కార్ట్ ఉపాధ్యాయురాలు, బి.రెడ్డెమ్మలను హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది అభినందించారు.

'ప్రజాశక్తి' స్థానం ప్రత్యేకం

క్యాలెండర్, డైరీలో ఆవిష్కరణలో బాలకృష్ణ పిఎ బాలాజీ

క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న బాలయ్య పీఏ బాలాజి

ప్రజాశక్తి-హిందూపురం

తెలుగు పత్రికా రంగంలో ప్రజాశక్తికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, సాధారణ వార్తా పత్రికగా కాకుండా ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యలను సమాజం ముందుకు తీసుకువెళ్లే ఒక ప్రజాస్వరంగా ఎదిగింది అని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఎ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహశీల్దార్ వెంకటేశు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయంలో పిఎ బాలాజీ, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశు చేతుల మీదుగా ప్రజాశక్తి క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం వంటి ఆశయాలను తన ప్రధాన లక్ష్యాలుగా చేసుకుని జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపును ప్రజాశక్తి సంపాదించుకుంది అన్నారు. ప్రధాన మీడియా తరచూ పట్టించుకోని అంశాలను వెలుగులోకి తీసుకురావడం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అమరేంద్ర, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు ప్రజాశక్తి రిపోర్టర్ షబ్బీర్ పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రొద్దం

రొదదంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారులు అరవింద్, జయభాస్కర్ ఎపిటిఎఫ్ 2026-డైరీ, నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ కె.మల్లికార్జున, రొద్దం మండల గౌరవాధ్యక్షుడు ఫణీంద్ర, జిల్లా ఆడిట్ కన్వీనర్ వై.నాగభూషణం, మండల అధ్యక్షులు ఎన్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, ఎస్‌జి. కృష్ణానాయక్, మాజీ స్టేట్ కౌన్సిలర్ పి.నరసింహులు, రమేష్, రంగేష్, సి.రామాంజనేయులు, పి.శ్రీనివాసరావు, పాటిల్ సత్యనారాయణరెడ్డి, పోతులయ్య, లక్ష్మీనారాయణ, మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒలు, నాయకులు